
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


గురువారం 6 ఫిబ్రవరి 2025


## మధ్యాహ్నం భోజనం పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మధ్యాహ్న భోజనాన్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం మెదక్ మండలం పాతూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ ఆర్డీవో రమాదేవి తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న ఆహారం మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు . మంచినీటి డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. కిచెన్ షెడ్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం తయారి ని, మరియు విద్యార్థులకు వడ్డి%శీ%చడానికి సిద్ధంగా ఉన్న అన్నం పరిశీలించారు. వంటకు పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భోజనం వండటానికి ముందే ప్రతి రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతాలేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చదువు కొనసాగించేలా అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్ బిల్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం : కార్పొరేటర్ పుష్ప నగేష్





రామచంద్రపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టి,బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండలంలోని 112 డివిజన్ కార్యాలయంలో ఓబీసీ అధ్యక్షుడు మవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ గారు, సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్రాపురం టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్, తెల్లాపుర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపధ్యక్షులు అరుణ్ గౌడ్ , పీటర్, ఇలేశ్ యాదవ్, శ్రీకాంత్ , శాంతమ్మ, రాంజీ, రాకేష్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

### -తన కుమార్తె వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేత

### -ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సిద్ధిపేట:మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనతో సూచించినట్లు తెలిపారు టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం.బుధవారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈనెల 16న సిద్దిపేట పట్టణంలోని స్థానిక పత్తి మార్కెట్లో ఉదయం 11 గంటల 56 నిమిషాలకు జరిగే తన కూతురి వివాహానికి వచ్చి ఆశీర్వదించాలని కోరుతూ పెళ్లి పత్రికను అందజేశారు దరిపల్లి చంద్రం.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రంను ఆప్యాయంగా పలకరించారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేరు-స్తున్నామని ఈ విషయాన్ని సిద్ధిపేట ప్రజలకు వివరించాలని సూచించారు.ప్రజలకిచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన చేసి చూపించామని 42 శాతం అమలు చేసి చూపిస్తామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమయాత్తం కావాలని అందుకు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన హామీలను ప్రజలకు వివరించాలన్నారు.సిద్ధిపేటలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కృషి చేయాలని బిఆర్ఎస్ నామ-రూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: పేట ఎస్సై శంకర్



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ పేర్కొన్నారు.. బుధవారం పేట పోలీస్ స్టేషన్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సునీత.. పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

6 medak 2_Layout 1 05-02-2025 22:47 Page 1



# తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకొని కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

## - రెడ్డి సంఘం సభ్యుల డిమాండ్



రామాయంపేట మేజర్ న్యూస్: రెడ్డి కుల సంఘం సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ఎలియాస్ చింత పండు నవీన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామాయంపేట రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం సంఘం సభ్యులు మల్లన్న పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి కులాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటున్న మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఒకసారి జైలు శిక్ష పాలైన తన వైఖరి మార్చుకొని తీన్మార్ మల్లన్న. మరింతగా రెచ్చిపోతూ పెద్ద ఎత్తున గంగాలకు రెచ్చిపోతూ పెద్ద ఎత్తున దందాలకు అవినీతికి కార్యక్రమాలకు తెర లేపాలని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఓసీల కల్పించిన. రిజర్వేషన్లను అపహస్యం పాలు చేస్తున్న మల్లన్న అవినీతికర చేష్టలతో. కోట్లు గడిచాడని వారు ఆరోపించారు. ఇకనైనా తీన్మార్ మల్లన్న రెడ్డి కులస్తులకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిచో బయట. తిరగనివ్వమని సంఘం సభ్యులు హెచ్చరించారు. ఫోటో ఉ ంది. రామాయంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు పత్రం అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి నర్సారెడ్డి రాజశేఖర్ రెడ్డి అమరేందర్ రెడ్డి శ్రీశైలం రెడ్డి రామచంద్రారెడ్డి రమణారెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ అనుకూలంగా కేంద్ర బడ్జెట్

మద్దూరు/మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూలంగా ఉందని విభజన హామీ ప్రకారం తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిఐటియు మండల కార్యదర్శి ఎండి షఫిక్ హమ్మద్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బేజాడి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగం చేశారు కానీ దేశంలో మూడు నాలుగు రాష్ట్రాలకు నిధులు కేటాయింపులు చేసి ఎక్కువ రాష్ట్రాలకు ముందే చూపిస్తూ అన్యాయం చేశారన్నారు. విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బడా బాబుల బొజ్జలను నింపేలా మధ్యతరగతి ఉద్యోగులను మభ్యపెట్టేలా ఈ బడ్జెట్ ఉ ందన్నారు. కార్పొరేట్ కనుకుల బడ్జెట్ పసల్ బీమా ఎరువుల పై సబ్సిడీ తగ్గింపు చేసిందన్నారు. ఇంత మొండిగా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు




జరుపుతున్న నేపథ్యంలో శ్రామికులు ఇతర ప్రజానికం ఐక్యంగా పోరాటాలు నిర్వహించడం తప్ప మరో మార్గం లేదన్నారు. వ్యవసాయ రంగం ఉపాధి హామీ పథకం కు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నారదాసు కనకయ్య, జక్కుల ఎల్లయ్య, నరేష్, రమేష్, బాలరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాదితకుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన బి ఆర్ ఎస్ నాయకులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని జడ్ చెరువు తండా గ్రామంలో గ్రామానికి చెందిన రామావత్ శత్రు గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో అతని కుమారుడు చనిపోగా శత్రు, కు కాలు విరిగిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీరాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కాంతారెడ్డి తిరుపతిరెడ్డి,వారి కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అరుణ్ బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందించారు.అలాగే రమావత్ రాజేష్,కు కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న రాజేష్, కు కూడా 5వేలను అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాజా మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి, చల్మేటి నాగరాజు, మావురం రాజు, సంగు స్వామి,లచ్చపేట రాములు గౌడ్,మంగ్యా నాయక్,నరేందర్ నాయక్,మావురం వినయ్,సోమ్లా నాయక్,తాడెం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని

## రెడ్డి సంఘం నాయకుల డిమాండ్

రామాయంపేట మేజర్ న్యూస్: రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న పై వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం రోజున రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చాయ్ కి బిచ్చం ఎత్తుకునే పరిస్థితి నుండి నేడు హెలికాప్టర్లో తిరుగుతున్న తీన్మార్ మల్లన్న నోటి దురు-సుతో రెడ్డిలపై అక్కసుతో కట్టిన పదజాలంతో రెడ్డి సామాజిక వర్గం పై విరుచుకుపడుతున్నాడని వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కేవలం అతని స్వార్థం కోసం కులాల మధ్య చిచ్చు పెడుతు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడని వెంటనే అతన్ని ఎమ్మెల్సీ పదవి నుండి బర్తరఫ్ చేసి ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్ లో జాయిన్ చేయాలని వారు డిమాండ్ చేశారు.




అనంతరం స్థానిక పాత బస్టాండ్ లో తీన్మార్ మల్లన్న చిత్రపటాన్ని వారు దగ్ధం చేశారు. కార్యక్రమంలో నిజాంపేట రెడ్డి సంఘం అధ్యక్షులు పెద్దపైడి శ్రీధర్ రెడ్డి, రెడ్డి సంఘం ఎగ్జిక్యూటివ్ నెంబర్ పెద్దపైడి నవీన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,మీనా రెడ్డి,నరసింహారెడ్డి, ప్రదీప్ రెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి నీ సెలవు దినంగా ప్రకటించాలి

రామాయంపేట మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు సర్దార్ నాయక్, వినోద్ నాయక్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత సేవాలాల్ మహారాజ్ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా గిరిజనులు స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినం ప్రకటించాలని వారు కోరారు.



# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షులు కోడెం యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భానోత్ లక్ష్మణ్ నాయక్, బిజెపి దూల్మిట్ట మండల ఉపాధ్యక్షులు పుప్పాల కనకరాజు, అధికార ప్రతినిధి గుత్తి భూపాల్, బూత్ అధ్యక్షులు లంబరాజు, బొల్లు సుధాకర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## - బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు

## మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపు





కోహెడ మేజర్ న్యూస్:రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నీ సింగారాయ గార్డెన్ లో మండల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ..నాయకులు నిత్యం ప్రజల్లోనే ఉండాలన్నారు.ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని,ప్రజలకు అండగా నిలవాలని అలాగే పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.నాయకులంతా సమన్వయంతో పని చేస్తూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు పని చేయాలని కోరారు,అందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు,రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అని సతీష్ కుమార్ అన్నారు,ఈ సందర్భంగా వింజపెల్లి గ్రామానికి చెందిన గర్రెపెల్లి వీరయ్య ఇతరులు వివిధ పార్టీలనుండి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామశాఖ అధ్యక్షులు,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్య సామర్థ్యాలను పెంపొందించాలి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.మండల పరిధిలోని లకుడారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను బుధవారం సందర్శించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థుల యొక్క రీడింగ్ రైటింగ్ అర్థమెటిక్ ను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యమైనా ఆహారాన్ని అందించాలని కార్మికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు కమిటీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్

### ముఖ్యఅతిథిగా నాయిని యాదగిరి టీ పీసీ సి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు



గజ్వేల్ మేజర్ న్యూస్: ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన వార్డు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా రెండవ వార్డు కమిటీ అధ్యక్షునిగా కప్ప భాస్కర్ ని నీయమించడం జరిగింది అలాగే ఈరోజు రెండవ వార్డు క్యాసారం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అని గజ్వేల్ టౌన్ ప్రెసిడెంట్ మొనగారి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి మండల అధ్యక్షులు మల్లారెడ్డి గారు పిసిసి కార్యదర్శి గోపాలరావు పంతులుగారు తిగుల్ ఉప్పల ప్రవీణ్ గారు నాయిని తిరుపతి సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా పంజాల రవి కప్ప శంకర్ మామిడి కృష్ణ కరుణాకర్ రెడ్డి సతీష్ రవి కయితి రాజు సమీర్ గారు బాలయ్య గారి రాజు స్వామి చింటూ మీర్జాద్ జమీర్బేగ్ వడ్డారం పరిచయ స్వామి రవి గ్రామ పెద్దలు ప్రజలు యువకులు అందరు కలిసి ఈ సందర్భంగా కప్ప భాస్కర్ మాట్లాడుతూ రెండవ వార్డు అధ్యక్షునిగా నన్ను నియమించిన మోహన్ అన్న గారి రాజు గారికి అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి గారికి మల్లారెడ్డి గారికి గోపాలరావు పంతులు గారికి బాబా గారికి హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే నన్ను నమ్మి నాకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ స్పోకెన్ పర్సన్ బండారి శ్రీకాంత్ గారికి రుణపడి ఉంటానని అంతేకాకుండా రెండో వార్డులో గతంలో నేను కౌన్సిలర్ గా పోటీ చేసిన అనుభవంతో మళ్లీ ఈసారి ప్రజలు నన్ను కౌన్సిలర్గా గెలిపిస్తారని ఆశిస్తూ ప్రజాసేవకే నా జీవితం అంకితం అని తెలుపుతూ ప్రజా శ్రేయస్సు కోసం పోరాడుతానని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

మద్దూర్/దూళిమిట్ట,మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని బి ఆర్ ఎస్ పార్టీ దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి అన్నారు. బుధవారం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి,లింగాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త నాయకుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ నాయకులు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలకు వివరించాలన్నారు. నేడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశాల్లో బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సిద్ధిరాములు, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, జాలపల్లి గ్రామ



మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలోతీన్మార్ మల్లన్న పై నిరసన







మర్కుక్ మేజర్ న్యూస్: తీన్మార్ మల్లన్న రెడ్డి లపై ఈమధ్య అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తెలంగాణ రెడ్డి జేఏసీ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెడ్డి జేఏసీ మర్కుక్ మండల రెడ్డి సంఘం అధ్యక్షులు రాజన్న గారి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్కుక్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ని మరియు ఎమ్ ఆర్ వో ని రెడ్డి సోదరులు కలిసి అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న ని కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని మరియు తీన్మార్ మల్లన్న తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా జెసి చేతనైతే మళ్లీ ఎన్నికలలో ఎమ్మెల్సీగా తిరిగి నిలబడి ఎలక్ట్ అయి నిరూపించు కోవాలి అని రెడ్డి జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో అనంతరం రెడ్డి సోదరులందరూ ఎమ్ ఆర్ వో కి మర్కుక్ పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్న పై కంప్లైంటు ఎస్సై కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల రెడ్డి సంఘం అధ్యక్షులు రాజన్న గారి సుధాకర్ రెడ్డి జగదేవ్పూర్

మండల అధ్యక్షుడువెంకటరెడ్డి, నరసన్నపేట తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మర్కుక్ ఎమ్,లక్ష్మారెడ్డి, ఎమ్, శ్రీకాంత్ రెడ్డి, ఎమ్, కిషోర్ రెడ్డి ఎస్ ,విజయేంద్ర రెడ్డి, వై, సాయినాథ్ రెడ్డి, వై, విద్యాసాగర్ రెడ్డి , ఆర్, సాకేత్ రెడ్డి, టి, నరేష్ రెడ్డి, ఎమ్, ఎంబారెడ్డి పాల్గొనడం జరిగినది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : నిజాంపూర్ గ్రామంలో 2006-2007 వ సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం.ఈశ్వరప్ప ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించి మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనాంతరం విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఒకరికొకరు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులందరూ ఆనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటికి కాలం పిల్లల్లో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ రోజుల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తే వారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెత్తుతున్నారని గుర్తు చేశారు. తదనాంతరం అందరూ కలిసి ఆప్యాయతతో రుచికరమైన భోజనాలు చేయడం జరిగింది. తదుపరి ఆటపాటలతో ఇట్టి కార్యక్రమాన్ని ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని



విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 18 సంవత్సరాల తరువాత మనమందరం కలిసినందుకు చాలా సంతోషాన్ని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొంటూ అందరిని ఒకే వేదికపై కలిసేలా ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస్ గౌడ్ మరియు మౌనికలకు అందరూ కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, నాగ భూషణం, సువర్ణ, పద్మ, సౌభాగ్య, రామా గౌడ్, మహేందర్, రామ కృష్ణ, సోమ శంకర్ మరియు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి హరీష్ రావుకు

# వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



మర్కుక్ మేజర్ న్యూస్: మండలం లోని పాములపర్తి గ్రామానికి చెందిన మర్కూక్ మండల ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీ అర్థం లక్ష్మణ్ కుమారుడి వివాహ పత్రికను బుధవారం హైదారాబాద్ లో మాజీ మంత్రి హరీష్ రావుకు అందజేసిన అర్థం లక్ష్మణ్ వారితో పాటు మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఎల్ఓసి అందజేత



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన చొప్పరి బాబు కూతురు రాజేశ్వర్ కి పాలి ఆర్టికులర్ జువైనల్ ఎదుగుదల లోపించి తాను తీవ్ర వ్యాధితో బాధపడుతుంది. వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుండడంతో తనది నిరుపేద కుటుంబం కాగా ఈ విషయం స్థానిక గ్రామస్తుల సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్ దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించి బిసి సంక్షేమ,రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రెండు లక్షల 25 వేల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి ఎల్ఓసి పత్రాన్ని బాధితురాలికి అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ నిరుపేద కుటుంబాన్ని గుర్తించి వైద్య చికిత్సల కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన కిరణ్ కుమార్ గౌడ్ సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, ఉదయ్ కుమార్, శేఖర్, చొప్పరి బాబు, రాజు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ సౌజన్యంతో శ్రీ అయ్యప్ప సేవా సమితి సదాశివపేట నిర్వహణ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ కీర్తిశేషులు నరసింహ రావు గురుస్వామి, ఓదెల ప్రభు గురుస్వామి, ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో సదాశివపేట పట్టణ మరియు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు 200 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ కంటి పరీక్షలు చేయించుకొని అవసరం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని, ఉచిత కంటి పరీక్షల్లో అవసరం ఉన్నవారికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి, కార్యదర్శి ఓదెల విలాస్, ఉపాధ్యక్షులు ఆర్ఐ సుధాకర్ గురుస్వామి, రవీందర్ మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# బొల్లారంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

✦ వర్రకుంట ఎక్కడ? ✦ కబ్జాకు గురైన వర్రకుంట పరిశీలన

✦ ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు విచారణ జరపాలి ✦ మున్సిపాలిటీలో పన్ను వసూళ్ల పై ఆరా







జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 82లో వర్ర కుంట (జుర్రుకుంట) నానాటికి కబ్జాకు గురవుతోందని స్థానికులు గ్రీన్ ట్రిబ్యునల్ ఆశ్రయించారు. ఈ మేరకు గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం.. జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బందితో కలిసి కబ్జాకు గురికాబడిన వర్రకుంటను సందర్శించి పరిశీలించారు. వర్ర కుంట ఆక్రమణ జరిగిన తీరును అందుకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం కుంట ఉందని, కానీ భౌతికంగా పరిశీలిస్తే వర్ర కుంట ఆనవాళ్లు లేవని అధికారులు గ్రహించారు. ఎట్టి పరిస్థితుల్లో కుంటల కబ్జాకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించాలని చూస్తే క్రిమినల్ కేసులు చేస్తామని తెలిపారు. కాగా వర్ర కుంట ఆక్రమణకు గురైన వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో విచారణ జరిపి అందజేయాలని మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కుంటను కబ్జాదారులు నామ-రూపాలు లేకుండా చేశారని గతంలోనూ అధికారులకు ఫిర్యాదులు అందిన సందర్భాలు ఉన్నాయి.వర్ర కుంటకు సంబంధించి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు విచారణ జరిపి గుర్తించాలని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో చెరువు కుంటాలను,ప్రభుత్వ భూములను కబ్జా చేయవద్దని అలా చేసినట్లయితే శిక్షార్హులు అన్నారు.వర్ర కుంట విచారణ జరిపి తగు నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు అందించాలని ఆదేశించారు.అనంతరం అధికారులతో సమావేశం బొల్లారంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ అనంతరం మున్సిపల్ తాత్కాలిక కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపడుతున్న పన్ను వసుళ్ల ప్రక్రియపై ఆరా తీశారు.పన్నులను సకాలంలో వసూలు చేయాలని సూచించారు. పారిశ్రామికవాడలో చెల్లించని పారిశ్రామికవేత్తలకు వారి యొక్క రిజిస్టర్ ఆఫీస్ అడ్రస్ కు నోటీసులు పంపించాలన్నారు. అదేవిధంగా వార్డు ఆఫీసర్లకు లక్ష్యాలను నిర్దేశించి పన్ను వసూలు చేయాలీ అన్నారు.గాంధీనగర్ లో ఉన్న డంపు యాడ్ నీ జనవాసాల నుంచి దూరంగా మార్చాలని అన్నారు పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు.మున్సిపాలిటీ అభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, ఆర్వో నర్సింలు, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, ఏఈ కిష్టయ్య, టౌన్ ప్లానింగ్ పవన్, ఇరిగేషన్ ఏఈ ప్రసాద్, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, రెవెన్యూ, మున్సిపల్ ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి :ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి



సిద్దిపేట:మేజర్ న్యూస్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి కోరారు.శాసనమండలిలోకి కార్పొరేట్ శక్తులు సభ్యులుగా వెళితే ప్రభుత్వ ఉపాధ్యాయుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్,టీఎస్ ఎస్ టి యు,తెలంగాణ ప్రాంత పిఆర్టియు జేఏసీల తో పాటు జూనియర్,డిగ్రీ యూనివర్సిటీల అధ్యాపకుల మద్దతు తమకే ఉందని ఆయన అన్నారు.స్వతంత్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కొంతమంది కార్పొరేట్ శక్తులు డబ్బులతో మండలిలో అడుగుపెడదామని చూస్తున్నారని దీనిని ఉపాధ్యాయులు అడ్డుకోవాలని ఆయన కోరారు. మెదక్,నిజామాబాద్,అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని 44 నియోజకవర్గాలలో దాదాపు 29 వేల ఓటర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు.కొంతమంది ప్రైవేటు ఉపాధ్యాయులు ఓల్డ్ మేనేజ్మెంట్ ద్వారా డబ్బులు వెదజల్లి ఓ పది పదిహేను వేల ఓట్లను కొనాలని చూస్తున్నారని దీనిని విజ్ఞులైన ఉపాధ్యాయులు గుర్తించాలని కోరారు.ఈనెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,నాయకులు యాదగిరి,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట్ , సలావత్పూర్, కంచంన్పల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల పరిధిలోని సలావత్పూర్, వెంకట్రావుపేట్ , కంచంన్పల్లీ సబ్ స్టేషన్ పరిధిలోగల గ్రామాలకు నేడు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీ రమ రమణ రెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 33 కెవి/ 11 కెవి లైన్లకు చెందిన విద్యుత్ మరమ్మత్తులు మరియు లైన్ల క్రింద ఉన్న చెట్ల కొమ్ము లని తొలగించె పనులు జరుగుతుంన్నందున నేడు ఉదయం 9.30 గంటల నుండి 2.30 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏఈ సాయికుమార్ తో పాటు లైన్మెన్ శివకుమార్ ఉన్నారు.



# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న క్లాసులను అయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని తెలిపారు.అదేవిధంగా పదో తరగతి ఫిజిక్స్ క్లాస్ రూమ్ లో విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి ఆయన సమాధానాలు రాబట్టారు.మొత్తం మీద వచ్చే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం వేళలో జరుగుతున్న స్పెషల్ క్లాసులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం స్నాక్స్ అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాయ్ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో డాక్టర్ జశింత్ కుమార్ ఏర్పాటుచేసిన జాయ్ డెంటల్ క్లినిక్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. జాయ్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ జశింత కుమార్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు కళింపటేల్, బిఆర్ఎస్ నాయకులు శమీ, పెద్ద గౌడ్, రాజు, 19వ వార్డు ఇంచార్జ్ బరాడి శివ, నాని, రఘు గౌడ్, కాజా జబ్బర్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలి

**- లీకేజీ నీటి ని అరికట్టాలి : మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:తడి చెత్త,పొడి చెత్త వేరు చేయాలని, లీకేజీ కారణంగా వృధా గా పోతున్న నీటి ని అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి అన్నారు.బుధవారం కాలనీ బాట లో బాగంగా మున్సిపల్ పరిధిలో రెండో వార్డు బి సి కాలనీలో అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ పర్యటించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శానిటేషన్, వాటర్ సప్లై లీకేజ్ ల ద్వారా నీరు వృధా కాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం వార్డు ప్రజలకు ఇంటి దగ్గరే తడి , పొడి చెత్త వేరు చేసి అందరుచెత్త ఆటోకు వేయాలని వార్డు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏఈ కిష్టయ్య, ,శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ,సూపర్వైజర్ శ్రీను,వాటర్ లైన్ మైన్లు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు అరెస్ట్

## ● వివరాలు వెల్లడించిన తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్: గత నాలుగైదు రోజుల క్రితం ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన తూప్రాన్ సర్కిల్ పరిధి లో జరిగింది. శివంపేట మండలంలోని తిక్కదేవమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిల తోని సామ్య తండాలో మాలోతు మదన్ లాల్ అను వ్యక్తిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి చంపినారని అతని చెల్లెలు సరిత కంప్లైంట్ ఇవ్వగా దానిపై కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ మరియు డాగ్స్ స్క్వాడ్ మరియు టవర్ డాటా మరియు కాల్ డాటా రికార్డులు అన్ని అనలైజ్ చేసి తేదీ 05.02.2025 నాడు సాయంత్రం 06:00 గంటలకు నిందితులు ఇద్దరిని ఏ1 మాలోత్ భారత్ సేన్ తండ్రి తారాసింగ్ వయస్సు: 24 సం,లు కులం: ఎస్టీ లంబాడీ వృతి: డ్రైవర్, గ్రా.లింగాయిపల్లి తండా దౌల్తాబాద్ మండల్ ఏ2: మ్యాకల్ నవీన్ తండ్రి శ్రీనివాస్ వయస్సు:29 సం,లు కులం: దొమ్మర, జప్తిశివనూర్ నార్సింగి మండల్ గార్లను తూప్రాన్ టౌన్ శివారులోని కేఫ్ కాఫీ డే దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుంటే పట్టుకొని వారిని విచారించగా, భరత్ సేన్ అనే వ్యక్తి మృతుడు మదన్ లాల్ యొక్క సొంత అన్న తారా సింగ్ కొడుకు అయితే గతంలో తారా సింగ్ కుటుంబానికి మరియు మదన్ లాల్ కుటుంబానికి భూమి తగాదాలు కలవు అదేవిధంగా తారా సింగ్ 2016 సంవత్సరంలో ప్రమాదవశాత్తు చనిపోగా దానికి కారణం మదన్ లాల్ అని భావించి భరత్ సింగ్ ఎలాగైనా అతని చంపాలని నిర్ణయించుకొని జప్తిశివనూర్ గ్రామానికి చెందిన అతని ఫ్రెండ్ మ్యాకల నవీన్ ను కారు



రెంటుకు తీసుకురమ్మని చెప్పగా ఈనెల 1 న నాడు రాత్రి అందాజా 7:45 సమయంలో తూప్రాన్ నుండి వెళ్లి దాదాపు 08:30 నిమిషాల సమయంలో సామ్య తాండకు మాలోత్ మదన్ లాల్ ఇంటికి వెళ్లి మాలత్ మదనాలతో మాట్లాడుకుందాం అని నమ్మించి కాళ్లుపట్టి క్రిందకు లాగి పడవేసి తన వెంట తెచ్చుకున్న కత్తితో బలంగా భారత్ సేన్ వీపు బాగంలో 4 పొట్లు పొడిచినాడు తదుపరి నవీన్ అతని గట్టిగా పట్టుకోగా భారత్ సేన్ మెడ మీద కాలు పెట్టి తొక్కిపెట్టి నొక్కి చనిపోయినాడు అని నిర్ధారించుకున్న తరువాత అక్కడి నుండి వారు వచ్చినా కారులో పారిపోయినారు. తూప్రాన్ పోలీసులు కేసును చేధించి, నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ, శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### : గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి , ములుగు ఎస్సై విజయ్ కుమార్

గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మేజర్ న్యూస్ జిల్లా పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ లు ములుగు మండలం గీతాంజలి హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు రూరల్ సీఐ మహేందర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి వివరించారు మహిళలకు ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ ఫోక్సో సి టీమ్స్ యాంటీ ఉమెన్స్ ట్రాఫికింగ్ సైబర్ నేరా లు నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు. సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిగా ఉంటుందని అన్నారు





మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత భారతదేశంలో అమలైతున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి తల్లిదండ్రులకు కష్టాన్ని గుర్తించి నడుచుకోవాలి రూరల్ సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు కష్టపడి చదవాల్సిన వయసులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు మహిళలు పిల్లలు ఎవరితోనైనా హింసకు ఎవరైనా ఏలనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు లేని పక్షంలో డయల్ 100కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు మహిళలు పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే సి టీం వాట్సాప్ నెంబర్ కు 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 ఉమెన్ సేఫ్ ఈ వింగ్ 9440700906 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నవనీత ఉపాధ్యాయులు గజ్వేల్ సి టీం ఏఎస్ఐ శ్రీరాములు మహిళా కానిస్టేబుల్ లావణ్య ములుగు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదములు

### : రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాగుల గారి మల్లేష్ గౌడ్



కొల్చారం మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులను నేటి రోజు ఎకరా లోపున రైతులందరికీ 6000 రూపాయల కాడికి రైతు భరోసా నిధులు జమ చేసినందుకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగలగరి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ మంత్రులు
తుమ్మల నాగేశ్వరరావు కి. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండ సురేఖ కి జిల్లా మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న కి మా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజీ రెడ్డి కి. జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ కి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి చందాపురం రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరెల్లి అనిల్ మాజీ సర్పంచ్ గజినీ వెంకట్ గౌడ్. మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 161వ జాతీయ రహదారిపై

### అదుపుతప్పిన కారు పలువురికి గాయాలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : 161వ జాతీయ రహదారిపై పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ వద్ద నాందేడ్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది.. దీంతో కార్లో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి.. కారులో ప్రయాణిస్తున్న ఆనంద్ రావు.. సురేఖ. జ్ఞానేశ్వర్.. శివరంజని .. 9 నెలల బాబు షాబు రాజు లకు గాయాలయ్యాయి.. సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### : ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : ఈరోజు సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మైలారం జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరాలు బిట్ కాయిన్స్ ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్ మరియు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి గుర్తుతెలియని లింక్స్ ఓపెన్ చేయవద్దు ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడి డబ్బులు పోగొట్టుకోవద్దు సెల్ఫోన్లో అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు అరికట్టవచ్చు ఆన్లైన్లో యాప్ ద్వారా లోన్స్ తీసుకోవద్దు మన బ్యాంకు ఆర్థిక లావాదేవీ లా గురించి ఇతరులకు తెలియపరచకూడదు గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దు మరియు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా రెస్పాండ్ కావొద్దు మన యొక్క బ్యాంక్ డీటెయిల్స్ ఓటిపి నెంబర్లు ఎవరికి చెప్పవద్దని సూచించారు మీకు తెలిసిన వారు ఎవరైనా మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల్లోపు 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్కూల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకుర విల్లాస్తులు నూతన కార్యవర్గం ఎన్నిక




రామచంద్రపురం మేజర్ న్యూస్: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంకుర విల్లాస్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది అధ్యక్షునిగా దినేష్ వెంకట్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ మల్లేపల్లి రాజేందర్ రెడ్డి కార్యదర్శి ఆదిత్య రాజ్యం జాయింట్ సెక్రెటరీ మల్లేపల్లి రాగం రఘురాం రెడ్డి జాయింట్ ట్రెజర్ ఉష డైరెక్టర్ నాగేష్ కార్తీక్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీలు గంగలో కలిపారు, పూటకో మాటతో ప్రజలను మోసం చేస్తున్నారు : కర్నాటి రమేష్ గౌడ్



యాచారం, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 5): ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు చేయకపోవడంతో ప్రజలు కోపోద్రేకులవుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాలతో యాచారం మండలంలోని సాయి శరణం గార్డెన్ లో టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గతం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచి రెడ్డి కిషన్ రెడ్డి హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని, ప్రజా అవసరాలు తీర్చే నాయకులు కరువయ్యారని అన్నారు. నిత్యం ఏదో ఒక అభివృద్ధి పనిలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నడుము బిగించేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు చేసిన వాగ్దానాలను కూడా నిలుపుకోలేకపోతున్నారని, ఆరు గ్యారంటీలు అందరికీ అందని ద్రాక్షగా మిగిలిపోయాయని, అర్హులకు ఏ పథకం అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈనెల 9వ తేదీన యాచారంలోని సాయి శరణం గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, టిఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరవుతారని, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, మండల పార్టీ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు లిక్కి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు సత్యపాల్, హబీబ్, జగదీష్, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు ఖాజు మహమ్మద్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మండలి గోపాల్, టిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, సాయికుమార్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డప్పులతో మారుమోగిన మండల చౌరస్తా

- 30 సంవత్సరాల పోరాట ఫలితం ఫలించింది
- ఎస్సీ వర్గీకరణ బిల్లుఆమోదించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు మండల ఎంఆర్పిఎస్ నాయకులు
- మాకు రావలసిన పూర్తి వాటా వచ్చేంతవరకు పోరాటమాగదు
- మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ





మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 5 ) గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు తెలంగాణ రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అలుపెరుగని పోరాటము చేసిన ఎమ్మార్పీఎస్ ఎట్టకేలకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుతో పాటు దేశ ప్రధాని మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రిని కదిలించ గలిగామని మొయినాబాద్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ అన్నారు గత నెల రోజుల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు కు అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తెలిపారు కానీ ఎస్సీ వర్గీకరణ చేయొద్దని రాష్ట్రంలో మాలలు పెడుతున్న మెలికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఏకసభ్య కమిటీ వేశారు దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయొచ్చు తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు చేస్తున్న పోరాటం న్యాయపరమైందని తీర్పు ఇచ్చినా కూడా కమిటీ వేయడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లక్ష డబ్బులు వేల గొంతుకల హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తారీకు ఉంటుందని ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని ప్రతి గ్రామంలోని మాదిగ లో ఏకమై డప్పులతో ర్యాలీ తీయాలని నిర్వహించారు అయితే ఫిబ్రవరి 4వ తేదీన రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో బుధవారం సాయంత్రం మొయినాబాద్ మండల చౌరస్తాలో రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు మండలంలోని మాదిగలంతా పెద్ద ఎత్తున డప్పు దరువులతో మండల కూడలిని మార్మోగించారు ఎన్నో ఏళ్ళ పోరాట ఫలితం ఫలించింది అని మాదిగ నాయకులు మాదిగ సోదరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలను నిండా ముంచిన కేంద్ర బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 05) : కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాచం కృష్ణమూర్తి భవన్‌లో మండల కార్యదర్శి రావుల జంగయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. పేద ప్రజలకు ఉపయోగకరంగా లేదని, బడా కార్పోరేట్‌లకు అనుకూలంగా ఉందని చెప్పారు. పేదల ఆహార భద్రత కోసం కూడా తగిన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. పేదలకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టి బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు పేద ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూలీలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మమత, మార బుగ్గ రాములు, ఆర్ స్వామి, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, పులగల గోపాల్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, ఆవుల యాదయ్య, యాట జగన్, పగడాల విజయ, నూకం రవి, నాయకులు కుకుడాల పాపిరెడ్డి, అశోక్ కుమార్, వెంకటేష్, బెల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం నియమించారు. ఈ కమిటీ నూతన అధ్యక్షుడు డప్పు కల్యాణ్ మాదిగ, అధికార ప్రతినిధి డప్పు అభిలాష మాదిగ, ఉపాధ్యక్షులు డప్పు అరుణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జొన్నాడ సందీప్ మాదిగ, కార్యదర్శి మాదాసు లింగం మాదిగ, కోశాధికారి పల్లెవేల వేణు మాదిగ, ప్రచార కార్యదర్శి అనారాల కార్తీక్ మాదిగ, కార్యవర్గ సభ్యులు యాదవల్లి రాము మాదిగ, నర్సింహ్మా తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం పుట్ల గారి గణేష్ మాదిగ మాట్లాడుతూ.. వేల గొంతల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు డప్పు నర్సింహ్మా మాదిగ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి వద్ద వెంకటేష్ అనే వ్యక్తి ఆత్మహత్య





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మీర్పేట్ ఓల్డ్ విలేజి లో బుధవారం ఉదయం 11 గంటలకు ముక్కర్ల వెంకటేష్ (50) సర్వోదయ నగర్ కాలనీలో సాయిబాబా గుడి దగ్గర మీర్పేట్ మంత్రాల చెరువు కట్టపై ఉన్న చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ముక్కేర్ల వెంకటేష్ (50)తండ్రి జంగయ్య అనబడే అతనికి వివాహమై ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడు ప్లంబర్గా పనిచేస్తూ ఉంటాడని మృతుడు కొంత కాలంగా మధ్యానికి బానిసై సుమారు నెలరోజుల నుండి ఒంటరిగా మంత్రాల చెరువు కట్ట పైన టాయిలెట్స్ వద్ద మృతుడు (వెంకటేష్)ఉంటున్నాడని మృతుని భార్య వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పలు విధాలుగా దర్యాప్తు చేస్తున్నామని మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు తెలిపారు. మృతిదేవాని పోస్టుమార్టంకు తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమలకు నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమల అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి పలువురు కార్యకర్తలు నాయకులు తో కలిసి పుట్టగొళ్ళ తిరుమల పార్థివ దేవానికి నివాళులర్పించారు. పుట్టగోళ్ళ భాస్కర్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. మనోధైర్యాన్ని కోల్పోదని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, ఐలమ్మని లక్ష్మి, నర్సమ్మ, దిండు శ్రీనివాస్ గౌడ్, జెల్లా రమేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఘనంగా కుల గణన సర్వే చేపట్టాం

**- బిజెపికి దమ్ముంటే దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలి**
**- రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి**
**: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**

గజ్వేల్ మేజర్ న్యూస్: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఇందుకు సిద్ధం కావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట అన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలన్నదే రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు నివేదిక పెట్టి ఆమోదించడం చారిత్రాత్మకమని సంతోషం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్, బిజెపి విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. బీసీ జపం చేస్తున్న కేటీఆర్, బిసి గణనలో ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే రాష్ట్రంలోని అన్ని కులాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ స్థితిగతులను బహిర్గతం చేసిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడిన, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగానే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు నిరక్షానికి గురయ్యారని విమర్శించారు. అయితే మొసలి కన్నీరు కారుస్తూ ప్రతిపక్షం బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తెలిపారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా కొల్లగొట్టిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు విశ్వసించరని, బడ్జెట్లో రాష్ట్రానికి నయా పైసా ఇవ్వని బిజెపి ఇక్కడి బిజెపి కేంద్ర మంత్రులు , పెద్ద నాయకులు నోరు మెద పకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రం పట్ల వివక్షత చూపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పద్ధతి మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించకుంటే ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. దేశంలో కులాలు, మతాలు, వర్గాల పేరిట విడగొట్టి లబ్ధి పొందడం బిజెపి నైజం కాగా ఆ పార్టీకి మద్దతుగా రాష్ట్రంలో టిఆర్ఎస్ మద్దతు పలుకుతోందని విమర్శించారు. ప్రజలను ఎన్ని రకాలుగా మభ్యపెట్టినా, తప్పుదోవ పట్టించినా అవినీతి అక్రమాలకు పాల్పడిన కెసిఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయమని పెంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, గాడి పల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, ఇదుగాని శివులు, గుండు లక్ష్మణ్, జహీర్ బాగనోళ్ల మోహన్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## 30రోజుల ఉచిత టైలరింగ్ సెంటర్ ను ప్రారబించిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భవాని



దుబ్బాకసూర్య మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుబ్బాక లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ తో కుదుర్చుకున్న ఎం ఓ యు లో భాగంగా నేడు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 30 రోజుల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో న్సిపల్ డాక్టర్ కే భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ డి. రామలింగం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి ట్రైనింగ్ కార్యక్రమాలను ఎన్నో అందుబాటులోకి తెచ్చారని ఈ కార్యక్రమాలనుయువత ఉపయోగించుకొని శిక్షణ పొంది స్వయం ఉపాధితో స్థిర పడాలని అందుకే మొట్టమొదటిసారిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల దుబ్బాక ఆర్థిక విభాగం వారిచే ఎం ఓ యు ఏర్పరచుకొని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ సెంటర్ దుబ్బాక కన్వీనర్ ఎం శ్యాంసుందర్ మాట్లాడుతూ ఎస్ డి టి సి ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఇలాంటి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలని అందుబాటులోకి తెస్తామని వివరించారు. ట్రైనింగ్ కోఆర్డినేటర్ అర్థశాస్త్ర ఉపన్యాసకురాలు పి సునీత ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ విద్యార్థినిలు వివిధ అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని తమ కాళ్లపై తామే నిలదొక్కుకోవాలని ఆర్థిక స్వాతంత్రమే అన్నింటికీ ఆధారమని అది ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా సాధ్యమవుతుందని భవిష్యత్తులో నూతన విద్యా విధానం ద్వారా ప్రభుత్వం పాఠశాల స్థాయిలో వివిధ నైపుణ్య శిక్షణ సిబ్బంది ని నియమించే అవకాశాలు ఉంటాయన్నారు. అందులో ఇలాంటి సర్టిఫికెట్స్ ల వలన విద్యార్థులు ప్రయోజనాన్ని పొందవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇ జి ఎం ఎం జిల్లా శిక్షకురాలు రేణుక అర్ సెటి ఫ్యాకల్టీ నాగరాజు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ ఎం. వెంకటరెడ్డి కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతలతో తన సేవా గుణాన్ని చాటుకున్న డ్రాయింగ్ మాస్టర్

**: జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**
**- త్రాగునీటి సమస్య తీర్చడం ప్రవీణ్ కుమార్ నిస్వార్థ సేవకు ప్రతీక**
**: మండల విద్యాధికారి కృష్ణ**



గజ్వేల్ మేజర్ న్యూస్ :గజ్వేల్ పట్టణం బాలుర విద్యా సౌధంలోని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సమస్య తలెత్తింది. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న అరకొరగా వస్తున్న పాఠశాలలో సంపు లో నిలువ చేసిన నీటిని పాఠశాల అవసరాలకు వినియోగిస్తున్నారు. చంపులో నిల్వ ఉన్న నీరు పైకప్పు లేకపోవడంతో నీరు కలుషితమైంది. మంచినీటి సమస్యను గుర్తించిన పాఠశాలలో డ్రాయింగ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న పాలమాకుల ప్రవీణ్ కుమార్ తన స్వంత ఖర్చులతో బోరుబావి తవ్వించారు. బుధవారం రోజు మోటార్ బిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించి మంచినీటి సౌకర్యాన్ని వాడుకలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై మంచినీటి సుజల స్రవంతి తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది చెప్పే వాళ్ళు ఉంటారు కానీ పాలమాకుల ప్రవీణ్ కుమార్ చేతలతో తన యొక్క సేవా గుణాన్ని చాటుకున్నారని అభినందించారు. అదేవిధంగా మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ నిస్వార్థ సేవకు ప్రవీణ్ కుమార్ ప్రతీక అని కొనియాడారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న దీర్ఘకాలిక నీటి సమస్యను గుర్తించి చిన్నారి బావి భారత పౌరులకు శాశ్వత మంచినీటి సౌకర్యాన్ని కల్పించిన అపర భగీరథుడు డ్రాయింగ్ మాస్టర్ పాలమాకుల ప్రవీణ్ కుమార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ కుమార్ సేవా తత్పరతను కొనియాడుతూ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నమూనా ఇందిరమ్మ గృహ నిర్మాణం కోసం స్థల పరిశీలన

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం కోసం బుధవారం పేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా స్థల పరిశీలన పరిశీలించారు.. మోడల్ ఇందిరమ్మ గృహాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఆమె వివరించారు... ఈ కార్యక్రమంలో ఎంపీఓ విఠల్ రెడ్డి.. నాయకులు నారా గౌడ్.. రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.



## సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు
## మర్కుక్ ఎస్ఐ దామోదర్ సైబర్ జాగ్రూక్త దివాస్



మర్కుక్ మేజర్ న్యూస్ : పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం "దామరకుంట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు" మర్కుక్ ఏఎస్ఐ అమృత్, మరియు సిబ్బంది కలసి ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి, మరియు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు.

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- గుర్తుతెలియని లింక్స్ ఓపెన్ చేయవద్దు
- ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశపడి ఉన్న డబ్బులు పోగొట్టుకోవద్దు
- సెల్ఫోన్తో అప్రమత్తంగా అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు అరికట్టడం సులభం
- ఆన్లైన్ యాప్ ద్వారా లోన్స్ తీసుకోవద్దు
- మన బ్యాంకు ఆర్థిక లావాదేవీల గురించి ఇతరులకు తెలియపరచవద్దు
- గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దు
- బ్యాంకు వివరాలు ఓటీపీ నెంబర్ ఏటీఎం కార్డు నెంబర్, క్రెడిట్ కార్డు నెంబర్, ఎవరికీ తెలియపరచవద్దు
- సైబర్ నేరాలు రకరకాల విధాలుగా సైబర్ నేరాలు చేయడానికి ప్రయత్నం చేస్తుంటారు అప్రమత్తంగా
- గుర్తు తెలియని వ్యక్తులు పంపించే బ్లూ కలర్ లింక్స్ మరియు గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే రెస్పాండ్ కావద్దని మన యొక్క బ్యాంకు డీటెయిల్స్ ఓటీపీ నెంబర్లు ఎవ్వరికీ చెప్పవద్దని సూచించారు
- మీకు తెలిసిన వారెవరైనా, మీ బంధువులు మీ స్నేహితులు సైబర్ నేరాల బారిన పడితే 24 గంటల లోపు 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు.

## టీచర్ల గొంతుకగా పనిచేస్తా

**- డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దాం**
**- ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి**
**- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్**





గజ్వేల్ మేజర్ న్యూస్: టీచర్ ఉద్యోగంలో ప్రవేశించినప్పటి నుండి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్నారని,వారిని నిలువరిద్దామన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీ లు గా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. గత 36 సంవత్సరాలుగా నేను పూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నానన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి.తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పాపి రెడ్డి, టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్,జిల్లా కార్యదర్శి రాంచంద్రం, సీనియర్ నాయకులు రాంచంద్రం, రాజులు, జోన్ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం నూతన వీసీగా డాక్టర్ ఎర్రోల్ డిసౌజా

*- సమావేశ మందిరంలో సిబ్బందికి పరిచయం చేసిన గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్*

పటాన్ చెరు మేజర్ న్యూస్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉప కులపతి (వీసీ)గా ప్రముఖ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞావంతుడు, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అహ్మదాబాద్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎర్రోల్ డిసౌజా నియమితు లయ్యారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ బుధవారం ఆన్ లైన్ లో నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో ఈ విషయాన్ని సిబ్బందికి వెల్లడించి, నూతన వీసీని అందరికీ పరిచయం చేశారు. డాక్టర్ డిసౌజా నియామకం పట్ల గీతం అధ్యక్షుడు శ్రీభరత్ తన హర్షాన్ని వ్యక్తంచేస్తూ, 'ప్రొఫెసర్ డిసౌజాతో నా సంభాషణలలో, మా కొత్త దృక్పథంతో ఆయన ఎంత దగ్గరగా ఉన్నారో చూసి నేను ముగ్ధుడయ్యాను. మార్పు తీసుకురావడాని నిజాయితీ, కరుణలతో ముందుకు సాగే గీతం, అసాధారణమైన జ్ఞాన-ఆధారిత సంస్థ అవుతుంది. ముఖ్యంగా నిజాయితీ, కరుణ విలువల పట్ల ఆయన నిబద్ధత %-% నేను ఎంతో గౌరవించే సూత్రాలు %-% మమ్మల్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయి' అని వ్యాఖ్యానించారు.డాక్టర్ ఎర్రోల్ డిసౌజా ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్, ముంబై విశ్వవిద్యాలయంలో ఐఎఫ్ సీఐ చైర్ ప్రొఫెసర్ గా, పారిస్ లోని సైన్సెస్ పోలో ఇండియా చైర్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఆయన పీహెచ్ డీ పట్టా, ముంబై విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో ఎంఏ పట్టాలను పొందారు. అక్కడ ఆయన విద్యా నైపుణ్యానికి గుర్తింపుగా కాశీనాథ్ త్రింబక్ తెలాంగ్ బంగారు పతకం లభించింది.తన విశిష్టమైన కెరీర్ లో, డిసౌజా కొలంబియా విశ్వవిద్యాలయంలో విజిటింగ్ స్కాలర్ గా, సిమ్లాలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ డ్ స్టడీలో విజిటింగ్ ప్రొఫెసర్ గా, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో సీనియర్ ఫెలో వంటి వివిధ ప్రతిష్టాత్మక పదవులను నిర్వహించారు. ఆయన విస్తృతమైన పాలనా అనుభవంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ద్రవ్య విధానంపై సాంకేతిక సలహా కమిటీలో, నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్-రెండింటిలోనూ బోర్డు సభ్యుడిగా ఉన్నారు. వెల్లూరులోని సీఎంసీ పాలక మండలిలో కూడా పాలుపంచుకోవడమే గాక, ఉదయపూర్ లోని శ్రమ్ సారథి డైరెక్టర్ల బోర్డులో పనిచేస్తున్నారు.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ లోని కమిటీలకు కూడా డాక్టర్ డిసౌజా సేవలు విస్తరించాయి. భారత ప్రణాళికా సంఘం,



నీతి ఆయోగ్ కార్యకలాపాలలో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. జర్నల్ ఆఫ్ క్వాంటిటేటివ్ ఎకనామిక్స్, ఇండియన్ జర్నల్ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ సంపాదకీయ బోర్డులలో ఆయన పనిచేస్తున్నారు. డాక్టర్ డిసౌజా ఇటీవలి ప్రచురణ, 'కాన్సెప్చువలైజింగ్ ది యుబిక్విటీ ఆఫ్ ఇన్ఫార్మల్ ఎకానమీ వర్క్' విమర్శకుల ప్రశంసలు అందుకుంది.డాక్టర్ డిసౌజా దార్శనిక నాయకత్వంలో, గీతం అనువర్తిత విద్య, అనువాద పరిశోధనలో దాని ప్రభావాన్ని మరింతగా పెంచడం, నైపుణ్యం, కరుణ- రెండింటితో వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి విద్యార్థులను శక్తివంతం చేయడం, ప్రపంచ స్థాయిలో సామాజిక పురోగతిని నడిపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## పలువురు నాయకులు ఎంపీడీవో కు సన్మానం

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసినా కుకునూరుపల్లి పలు రాజకీయ నాయకులు యువకులు మండలలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకుడు ఎంపీడీవో ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ,మండల పరిధిలోని 15 గ్రామాలు త్వరలో సందర్శిస్తానని అన్నారు.నూతన మండలాన్ని,అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లానాని మండల ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోపిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్,ప్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్,నరస గౌడ్, బాల గౌడ్,టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లం ఐలయ్య మాజీ సర్పంచ్ కనకయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాగం వెంకటేష్,లకుడారం బాలేష్,పిటి వెంకటాపూర్ కరుణాకర్,రాముని పల్లి లక్ష్మణ్,చిన్న కిష్టాపూర్ శ్రీనివాస్ రెడ్డి,హరీష్ పంతులు





లచ్చ గౌడ్ సంతోష్ నాగరాజు పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

గజ్వేల మేజర్ న్యూస్ : స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు డి ఈ ఓ నవీన్, ఎంఈఓ ఎం అఖిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఉపాధ్యాయ పాత్రలతో తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాత్ర వహించి పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాటలు బోధించడం జరిగిందన్నారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉ ండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.



ముఖ్యంగా విద్యార్థులు ఇదే తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు,మీ తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు బాగా చదివి పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలియజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలపై ముఖ్య ప్రదర్శనలు, అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ రద్దు పరచకుంటే దేశ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం

### -మాల మహానాడు పోలిట్ బ్యూరో చైర్మెన్ శ్రీరాములు

దుబ్బాకసూర్య మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి తీర్మాన లేఖను రాష్ట్ర ప్రభుత్వం పంపడం రాజకీయ కుట్రగా భావిస్తున్నామన్నారు. మాల మాదిగల మధ్య కుల చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలన్నారు. ఈ రాష్ట్రంలో మాలలు ఉన్నతమైన స్థానంలో ఎదుగుతున్నారనే ఉద్దేశంతోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల హక్కులను అణగదొక్కాలని ఈ ఎస్సీ వర్గీకరణ అనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి మాలా మాదిగల మధ్య చిచ్చు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖబర్దార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని రద్దు పరచకుంటే దేశ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల



మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ శ్రీరాములు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్ దుబ్బాక అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కాల్వ లింగం మాజీ కౌన్సిలర్ ఆస యాదగిరి ఆస స్వామి అస చిన్న ముత్యం ఆస రాజశేఖర తునికి సురేష్ మాడుగుల ఎల్లం ప్రభాకర్ రాజు ఆస భక్కులు బావాజీ రమేష్ అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అలియాబాద్ లో ఉర్సు ఉత్సవాలు



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో మూడు రోజుల నుండి (540 వా షరీఫ్ )ఊర్స్ ఉత్సవాలు మాజీ సర్పంచ్ ఫయీాం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ పురుషుల పాల్గొని అల్లాహ్ కు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు పొందినారు. ఇట్టి ఉర్సు కార్యక్రమం లో మండల నాయకులు,మ్యాకం విటల్, గోవర్ధన్ రెడ్డి, నసిరుద్దీన్, గ్రామ ఉపసర్పంచ్, పోచయ్య, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాహుర్ మావురాల ఎల్లమ్మను

### దర్శించుకున్న నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్: మహారాష్ట్ర రాష్ట్రంలోని మహూర్ గ్రామంలో వెలిసిన మావురాల ఎల్లమ్మతల్లి,ని బుధవారం నిజాంపేట మండల తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,లు మావురాల రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. నిజాంపేట మండల ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉ ండాలని పాడిపంటల సుభిక్షంగా పండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, చంద్రకాంత్ గౌడ్,ఉన్నారు.

## సిఎం అర్ ఎఫ్ చెక్కు అందజేత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరంలాంటిది.మండల కేంద్రమైన రాయికోడ్ ప్రశాంత్ అనే లబ్ధిదారునికి 60000 వెయిల రూ. సిఎం సహాయనిధి కింద మంజూరు కావడం జరిగింది ఈయొక్క చెక్కును బుధవారం నాడు రాయికోడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు,తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసయ్య చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిది అనేది బడుగు..బలహీన వర్గాల వారికి, నిరుపేద కుటుంబీకులకు ఎంతో చేయుతనిస్తుందన్నారు.అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటుంది అన్నారు.ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఆర్థికంగా బలహీన పడిన మాకు సిఎంఅర్ఎఫ్ చెక్కును అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి చెక్కును లబ్ధిపొందిన ప్రశాంత్ ధన్యవాదాలు తెలిపారు,